REGD. NO. A. 40 విడి ప్రతి 0-3-0 5-9-58 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 30 ❖ మేనేజింగు ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ❖ సంచిక 36

# మంత్రివర్గ విస్తరణ: తిరుగ ముఖ్యమంత్రికి పిలుపు

# రెండుస్థానాలు కావాలనే లోక్‌పార్టీవారి వాదంలో మార్పులేదు

## శ్రీ కల్లూరు చంద్రమౌళిగారికి మంత్రిత్వ మిప్పించుటకు ఢిల్లీలో కొందరి కృషి ?

మంత్రివర్గ విస్తరణ వ్యవహారం విచిత్రంగా వున్నది. ఢిల్లీలో జరిగేదానికి, హైదరాబాదులో ముఖ్యమంత్రి ప్రకటనలకు సంబంధం వున్నట్లులేదు.

గతవారం మేము వివరించినట్లు మంత్రివర్గవిస్తరణ విషయంలో నిర్బంధ మేమీలేదనే ముఖ్యమంత్రి ప్రకటన– కేవలం ప్రిస్టేజికొరకు చెప్పిందేగాని– హైకమాండు ఆదేశంలేకుండా పోయినట్లులేదు.

ఒక వర్గంనుండి వినిపిస్తున్న దానినిబట్టిజూస్తే, ఢిల్లీలో సంజీవరెడ్డిగారు ఢేబర్, పంత్ వగైరా అగ్రనాయకులతో తాను– రంగాగారు ఒక అభిప్రాయానికి వచ్చామని, శ్రీమతి భారతీదేవిగారిని మంత్రిగా తీసుకోబోతున్నానని చెప్పారని; యిదంతా అబద్ధమని రంగాగారు– తక్కిన అగ్రనాయకులు కలుసుకొన్నప్పుడు బయటపడిందని, దాని తర్వాత పంతు సంజీవరెడ్డిగారిని పిలిచి యీ విషయం అడిగారని, తిరుగా సంప్రతింపులకు యీనెల 12 తేది ఢిల్లీకి రమ్మన్నారని విశ్వసనీయంగా తెలుస్తున్నది. సంజీవరెడ్డిగారు యీ దఫా ఢిల్లీకి పోయినపుడు యీ సమస్య యిదమిద్ధంగా తేలవచ్చునేమో!

భారతీదేవిగారికొక్కరికి మాత్రమే మంత్రిత్వమిచ్చి సరిపెట్టాలని సంజీవరెడ్డిగారి ఆలోచనగా వున్నట్లున్నది. ఈ కృషిలో శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు నిమగ్నులైయున్నారు. 'ముందు యీ ఒక్కటి అంగీకరించండి. తర్వాత రెండవ దాని విషయం ప్రయత్నిద్దాం' అనేది శ్రీ నార్లగారి ధోరణిగా కనబడుతుంది.

రంగాగారుగాని, వారి వర్గంవారుగాని దీనికి సమ్మతిస్తున్నట్లు కనబడదు. రెండుస్థానాలైనా తమవారికివ్వాలని వీరి వాదం. ఆ రెంటిలో ఒకరుమాత్రం శ్రీమతి భారతీదేవిగారుంటారు. రెండవవారు ఎవరా అనేది ప్రశ్న. రెండవస్థానంగూడా యిచ్చుటకు ముఖ్యమంత్రి సమ్మతించినపుడు, తాము సూచించే ఒక్క వ్యక్తికి యివ్వడం వారికి యిష్టంలేనప్పుడు, రెండుమూడుపేర్ల జాబితాయిచ్చి అందులో నుండి ఒకరిని తీసుకోమని రంగాగారివర్గంవారు సూచించవచ్చునని రాజకీయ వర్గాలనుండి వినిపిస్తున్నది. బహుశా రంగాగారివర్గంవారు సూచించే రెండవ వ్యక్తి– శ్రీ ఎజా. వెంకటయ్య, శ్రీ చీకటి పరశురామానాయుడు, శ్రీ కె. పున్నయ్య– వీరిలో ఎవరో ఒకరు వుండవచ్చునని వూహించబడుతున్నది. వీరిలో చివరి యిద్దరు శ్రీకాకుళం జిల్లాకు చెందినవారు.

కాని ఢిల్లీలోని కొందరు ఆంధ్రకాంగ్రెస్ నాయకులు శ్రీ కల్లూరి చంద్రమౌళిగారిని మంత్రివర్గంలో చేర్పించుటకు తీవ్రంగా కృషిజేస్తున్నట్లు తెలుస్తున్నది. కాని హైకమాండుమాత్రం– లోక్‌పార్టీకి ప్రాతినిధ్యమిప్పించే నైతికబాధ్యత తమమీదవున్నదని, అంతేగాని చిన్న చిన్న ముఠాలను తాము గుర్తించబోమని స్పష్టంగా చెప్పివేసినట్లుగూడా అంటున్నారు.

తమ పక్షంలో ఎవరికి మంత్రిత్వాలొచ్చినా– లోక్‌పార్టీలో ఏమాత్రం చీలికలుండవని, అందరూ రంగాగారి మాట ప్రకారమే పోతారనిగూడా అంటున్నారు. దీనినిబట్టి శ్రీ లచ్చన్న ప్రభృతులు కాంగ్రెస్‌ను వదలిపెట్టిపోరనే భావించవచ్చు. గట్టిగా పట్టుబడితే తెలంగాణానుండి డాక్టరు చెన్నారెడ్డిగారు తీసుకోబడినా ఆశ్చర్యం లేదంటారు. లోక్‌పార్టీనుండి ఆంధ్రలో యిద్దరిని తీసుకొని, తెలంగాణా ప్రాతినిధ్యం డాక్టరు చెన్నారెడ్డిగారికిస్తే, ఆంధ్రకాంగ్రెస్‌లో వివాదాలు సమసిపోయి, క్రమేణా యిరువర్గాలు సమైక్యమయ్యే అవకాశముంటుంది.

మంత్రివర్గ ముఠాకు చెందిన ఒక నాయకుడు చెప్పటంలో లోక్‌పార్టీకి రెండుస్థానాలు యివ్వడం కుదరకపోవచ్చునంటారు. అంతకుముందే తమ వర్గం వారి నెవరిని మంత్రిగా తీసుకోవడం వుండబోదంటారు. విషయం ఏది నిజమౌతుందో వేచిచూద్దాం.

## హైదరాబాద్ లేఖ

*** మా విలేకరి ***

## జంటనగరాల వ్యాపారుల సమ్మె

జిల్లా కేంద్రాలలో ఏం జరిగిందో చెప్పలేము. కాని రాజధానీ నగరాలైన హైదరాబాదు, సికిందరాబాదు (ఈ ఉభయనగరాల పాలకసంఘాలు విలీనీకరణకు అంగీకరించే వరకు మన రాజధాని రెండు నగరాలని చెప్పుకోవాలి) లలో మాత్రం గత నెల 28-వ వర్తకులు చేసిన సమ్మె (అక్కడక్కడా దురాకాంతపరులు కొంతమంది వున్నప్పటికీ) సంపూర్ణ విజయం పొందిందని చెప్పాలి. పాన్ సిగరెట్ దుకాణాలతోసహా హోటళ్ళ సహితం అన్నీ మూసివున్నాయి. వ్యాపార వాణిజ్యాలు పూర్తిగా స్తంభించిపోయినవి. ఎవరూ లెక్కకట్టలేదు కాని కొన్ని లక్షల రూపాయల ఆదాయం ఒక్క అమ్మకంపన్ను శాఖ ప్రభుత్వానికి దక్కకుండా పోయివుంటుంది. మునిసిపాలిటీలకుకూడా అక్ట్రాయి పన్ను నష్టం కలిగి వుంటుంది.

బట్టల వర్తకులు, కిరాణా, ఫాన్సీ, కిల్లీ, టోకు వ్యాపారస్తులు, చివరికి కాయగూరలు అమ్మేవాళ్ళని, ఒక్కరోజు నగరమంతా పాడుబడినట్టు చేసి, కొనసాగించిన ఈ సమ్మెకు కారణం, ఈ రెండునగరాల పాలకసంఘాలు గత రెండు సంవత్సరాలనుంచి వసూలు చేస్తున్న అక్ట్రాయి పన్నుపట్ల అసమ్మతి సూచించడానికట. రోగులకు పాలు, పండ్లు కూడా లభించకుండా చేయడానికి ఈ కారణాన్ని వర్తకులు చూపడం చాలా ఆశ్చర్యకరం. ఈ పన్నును, అమ్మకం పన్నువలెనే చెల్లించి దానిభారం మోసేది కొనుగోలుదార్లు, వినియోగదార్లు కాని మధ్య దళారీలుగా వుండే వర్తకులు కాదు. అయినా ధరలు హెచ్చిపోయి ప్రజలజీవనవ్యయం హెచ్చిపోతున్నదట. అందుకని వీరు అసమ్మతి సూచిస్తున్నారట. పన్నులేని రోజుల్లో వీరు తమ లాభాలను తగ్గించుకొని చౌకగా అన్నివస్తువులు ప్రజలకు అందజేసినట్టు!

దినదినం హెచ్చిపోతున్న జనాభాకు, విస్తృతికెందుతున్న ఈ నగరంలో కనీస సౌకర్యాలనైనా చేయలేనిదశలో వుంటూ, ఏటాఏటా ప్రభుత్వంపై ఆర్థికసహాయానికై, హైదరాబాదు నగరపాలక సంఘం ఆధారపడుతున్నందున ఈ అక్ట్రాయి పన్నును విధించడానికి ప్రభుత్వం అంగీకరించింది. నిజాం ప్రభువుల కాలంలో గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ఆదాయంలో అత్యధిక భాగాన్ని నగర సౌందర్యాన్ని పెంపొందించేటందుకు అధికార్లు వ్యయం చేశారేకాని, నగరంలో

—తరువాత 12వ పేజీలో

रायवरपु शंकरय्या एंड सन्स
Experts in Silks
ट्रंकरोड टेलिफोन 138 नेल्लूर

# ★ నెల్లూరు ముచ్చట్లు ★

విమర్శకుడు

## రామరెడ్డిగారి తీర్థయాత్ర

[illegible]

## ఏ. సి. ప్రకటన

[illegible]

## శ్రీ నన్నపరెడ్డి చంద్రశేఖరరెడ్డి



[illegible]

## కలెక్టరు చురుకుదనం

[illegible]

## నారాయణరెడ్డిపేట గ్రామస్తుల ఆదర్శం

[illegible]

## రోటరీక్లబ్ ఔదార్యం

[illegible]

## ప్రీమియర్ బ్యాంకు దివాలా

[illegible]

## యువజనోత్సవాలు

[illegible]

## కాలేజివిద్యార్థి యూనియన్ ప్రారంభోత్సవం

[illegible]

## వెంకటగిరి గరల్సుహైస్కూలు భవన ప్రారంభోత్సవం

[illegible]

## శ్రీ గోగినేని పెద వెంకటేశ్వరరావు కర్మక్రతువులు

గత 25, హృద్రోగంతో అకాల మరణంపొందిన శ్రీ గోగినేని వెంకటేశ్వరరావుగారి కర్మక్రతువులు, వారి స్వగ్రామమైన మాని కొండలో, 3 తేది, నిరాడంబరంగా జరిగినవి. విదేశాలలో పర్యటిస్తుండిన శ్రీ గోగినేని వెంకటేశ్వరరావుగారు - తన సోదరుని (పెద వెంకటేశ్వరరావు యీ వెంకటేశ్వరరావుగారి పినతండ్రి కుమారుడు) మరణవార్త తెలిసి 30 తేదీనే గూడూరువిచ్చేసి, మానికొండకుపోయి కర్మక్రతువులలో పాల్గొన్నారు. కర్మక్రతువులకు పెక్కుమంది పెద్దలు విచ్చేశారు.

[illegible]

## అగ్నిప్రమాదాలు

వర్షాకాలంగా పరిగణింపబడే యీ నెలలో అగ్నిప్రమాదాలు సంభవించడం విచిత్రం. 1 తేది సైదాపురంలో 14 యిండ్లు కాలిపోయినవట.

## నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలుకులు | పుట్టి 1.కి | 325-0-0 |
| జి. బి. | ,, | 330-0-0 |
| తెల్లహంసలు | ,, | 290-0-0 |
| మట్టిహంసలు | ,, | 285-0-0 |
| ఎర్రహంసలు | ,, | 285-0-0 |
| కొర్రలు | ,, | 275-0-0 |
| రాగులు | ,, | 360-0-0 |
| జొన్నలు | ,, | 420-0-0 |
| వెల్లుల్లి | 100 కాయలకు | 43-8-0 |
| 2వ రకము | ,, | 41-8-0 |
| కందులు | తూము 1.కి | 18-8-0 |
| పల్లిపెసలు | ,, | 28-0-0 |
| పచ్చపెసలు | ,, | 30-0-0 |
| మినుములు | ,, | 34-0-0 |
| కందులు | ,, | 23-0-0 |

## నీటివట్టం

5-9-58 తేది వివరాలు:-

| | | |
|---|---|---|
| నెల్లూరు ఆనకట్టక్రింద | 0. | 8 అ. |
| సంగం ఆనకట్టపైన | 1. | 5 ,, |
| నెల్లూరు చెరువు | 15. | 1 ,, |
| కనిగిరి రిజర్వాయర్ | 20. | 8 ,, |
| సర్వేపల్లి చెరువు | 7. | 0 ,, |

# హత్యలు! హత్యలు!!

- నెల్లూరులో పట్టపగలు ములుమూడివాసి
- పోలీస్ అధికారి యింటిలో ఒక యువతి
- సౌత్ ఆములూరులో ఒక యువకుడు
- రాపూరుతా॥ వావిలేరులో ఒక స్త్రీ హత్య
- సబ్‌జైలులో ఒక యువఖైదీ ఆత్మహత్య

## నెల్లూరులో పట్టపగలు దారుణ హత్య

గత 30 తేది వుదయం సుమారు 9-30 గంటలప్పుడు [illegible]

## సార్జెంటు యింట్లో పనిమనిషికి నిప్పంటించబడి చంపబడింది

[illegible]

## సౌత్ ఆములూరులో యువకుని హత్య

[illegible]

## వావిలేరులో స్త్రీహత్య

[illegible]

## సబ్‌జైలులో యువఖైదీ ఆత్మహత్య

[illegible]

# ★ పెండ్లిండ్ల పురాణం ★

చిత్రగుప్తుడు

## డాక్టరు రాజమన్నారు కుమారుని వివాహం

[illegible]

## బొట్లపూడి పెండ్లి

[illegible]

## శ్రీ తిరుపతినాయుడుగారి పుత్రిక వివాహం

[illegible]

## కుమారి రాధ వివాహం

[illegible]

## హరిశ్చంద్రారెడ్డి పెండ్లి

[illegible]

## చి॥ ఉషారాణి జన్మదినం

[illegible]

